క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పద్మనాభం: ఆర్డీఎస్ఎస్ పనులు చేపట్టనున్నందున పద్మనాభం సబ్‌స్టేషన్ పరిధిలోని పలు గ్రామాలకు గురువారం ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏఈ జగన్మోహనరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కారణంగా పద్మనాభం, కృష్ణాపురం, ఇసకలపాలెం, అర్జునిపాలెం, శేరిఖండం, రామన్నపేట, తునివలస, నరసాపురం, చిన్నాపురం, నేరేళ్లవలస, కొయ్యపేట, మద్ది, విలాస్కాన్‌పాలెం, బాందేవపురం, విజయరాంపురం, కురపల్లి, బర్లపేట గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని పేర్కొన్నారు. ● బోని సబ్‌స్టేషన్ పరిధిలో పాండ్రంగి, మునివానిపాలెం, సామయ్యవలస, అనంతవరం, గంధవరం, గొల్లలపాలెం, పెంట, పాత కొవ్వాడ, కొత్త కొవ్వాడ, తిమ్మాపురం గ్రామాల్లోనూ పైన పేర్కొన్న సమయంలో అంతరాయం ఉంటుందని వివరించారు.

విదేశీ విద్యార్థులు 'గీతం' రాయబారులు

కొమ్మాది: గీతంలో స్టడీ ఇండియా కార్యక్రమం ద్వారా ప్రవేశాలు పొందిన వివిధ దేశాల విద్యార్థులను గీతం రాయబారులుగా పరిగణిస్తామని గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్ అన్నారు. గీతంలో వివిధ కోర్సులు విజయవంతంగా పూర్తి చేసుకుని, స్వదేశాలకు తిరిగి వెళ్తున్న విద్యార్థులకు బుధవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గీతం అంతర్జాతీయ విద్యార్థుల కోసం ప్రణాళికాయుతంగా చర్యలు తీసుకుంటోందని, సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాల ద్వారా తీర్చిదిద్దుతుందని తెలియజేశారు.

ఆదర్శ హిందీ ప్రేమీ మండలి వార్షికోత్సవం వాయిదా

తగరపువలస: ఆదర్శ హిందీ ప్రేమీ మండలి 31వ వార్షిక వేడుకలను అనివార్య కారణాల వలన వాయిదా వేసినట్లు మండలి అధ్యక్షుడు కె.ఎస్.ఆర్.కృష్ణారావు తెలిపారు. సెప్టెంబరు 14 నుంచి 29 వరకు జరిగే హిందీ పక్షోత్సవాలలో భాగంగా మండలి వార్షికోత్సవాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ మార్పును హిందీ విద్యార్థులు గమనించాలని కోరారు.

ధర్మాచరణతో కర్మల నుంచి విముక్తి

పద్మనాభం: ధర్మాన్ని ఆచరించినప్పుడే కర్మల నుంచి విముక్తి పొందగలరని త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక విజయనగరం కమిటీ సభ్యులు ప్రజలకు తెలిపారు. మండలంలోని రెడ్డిపల్లి, పొట్నూరు, నరసాపురం గ్రామాల్లో బుధవారం త్రైత సిద్ధాంత భగవద్గీతపై ప్రచారం నిర్వహించారు. దీనిలో భాగంగా కర్మ, భక్తి, జ్ఞాన యోగాల గురించి వివరించారు. జీవాత్మ, ఆత్మ, పరమాత్మల గురించి తెలియజేయడమే త్రైత సిద్ధాంత ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. కార్యక్రమాల్లో విజయనగరం కమిటీ అధ్యక్షుడు వానపల్లి శంకరరావు, సభ్యులు పాల్గొన్నారు.

మత సామరస్యాన్ని కాపాడాలి



ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

తగరపువలస: దేశంలో మత సామరస్యాన్ని కేంద్రప్రభుత్వం కాపాడాలని కోరుతూ భీమిలి డివిజన్ సీపీఎం నాయకులు బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సమైక్య యాత్రలో జోన్ కార్యదర్శి ఆర్ఎస్ఎన్ మూర్తి మాట్లాడారు. ఏప్రిల్ 26న పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులను పొట్టన పెట్టుకున్నారన్నారు. మతం ముసుగులో జరిగిన దాడి అనంతరం ఉగ్రవాదులను పట్టుకోవడంలో బీజేపీ సర్కారు వైఫల్యం చెందిందన్నారు. ఉగ్రదాడిని ఖండించడంలో దేశప్రజలు ప్రదర్శించిన ఐక్యత, సమైక్యతా స్ఫూర్తి అందరినీ ఒక తాటిపై నిలిపిందన్నారు. నాయకులు ఎస్.అప్పలనాయుడు, పంపాన సూర్యనారాయణ, దామోదర బాబాజీ, ముగడ ఈశ్వరరావు, రమణ తదితరులు పాల్గొన్నారు.

పంట కాలువల్లో పూడికతీత పనులు

తగరపువలస: ఆనందపురం మండలం గుడిలోవలో పూడికతీత పనులను ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు బుధవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో రూ.99.95 లక్షలతో 15 పూడికతీత పనులు మంజూరు చేసినట్టు తెలిపారు. గిడిజాల గ్రామం నీళ్లకుండీల నుంచి ప్రారంభించి పెద్దిపాలెం దత్తప్ప చెరువు వరకు 11.50 కిలోమీటర్లు పొడవునా విస్తరించి ఉన్న గుడిలోవ కాలువ 600 ఎకరాల ఆయకట్టుకు నీరు అందిస్తుందన్నారు. 57 కిలోమీటర్లు పొడవునా కాలువలలో పూడిక తీయడం వలన 4130 ఎకరాల ఆయకట్టుకు లబ్ధి చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నాయుడు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రజలకు కూటమి వెన్నుపోటు

వెన్నుపోటు నిరసన ర్యాలీ వీడియో కోసం క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి

- నమ్మి ఓటేసిన ప్రజలను మోసం చేశారు
- ఏడాది పాలనలోనే ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత
- వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు
- భీమిలిలో భారీ స్థాయిలో 'వెన్నుపోటు దినం' నిరసన
- వేలాదిగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు



మజ్జి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ర్యాలీగా వస్తున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు


భీమిలిలో ర్యాలీ నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు


పాత బస్టాండ్ సమీపంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులు అర్పిస్తూ..


ర్యాలీలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు

భీమునిపట్నం: ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నమ్మి, ఓటేసిన రాష్ట్ర ప్రజలకు కూటమి ప్రభుత్వం వెన్నుపోటు పొడిచిందని భీమిలి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు అన్నారు. ఎంతో నమ్మకంతో గెలిపించిన ప్రజలు కూటమి నాయకుల చేతుల్లో ఘోరంగా మోసపోయారన్నారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలకు నిరసనగా వైఎస్సార్‌సీపీ చేపట్టిన వెన్నుపోటు దినం కార్యక్రమంలో భీమిలిలో చిన్న శ్రీను ఆధ్వర్యంలో భారీ స్థాయిలో జరిగింది. నియోజకవర్గం నలుమూలల నుంచి వేలాదిగా నాయకులు, కార్యకర్తలు, స్వచ్ఛందంగా ప్రజలు తరలి వచ్చారు. తొలుత తగరపువలస రోడ్డులో ఉన్న వుడా మినీ స్టేడియం నుంచి మెయిన్ రోడ్డుమీదుగా భారీ ర్యాలీగా బయల్దేరారు. పెద్దబజారు పాత బస్టాండ్ వద్దనున్న దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి విగ్రహానికి మజ్జి శ్రీనివాసరావు, నాయకులు నివాళులు అర్పించారు.

నిరంతరం ప్రజల కోసమే వైఎస్సార్‌సీపీ

గత ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు ఇంటికే అందాయని చిన్నశ్రీను అన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలో ఉన్నప్పుడు నిరంతరం ప్రజల కోసం పని చేశామని, ఇప్పుడు ప్రజల తరఫున పని చేస్తామని.. అది మా విధానమని అన్నారు. నియోజకవర్గంలో అందరికీ అండగా ఉంటానన్నారు. అనంతరం ఆర్డీవో కార్యాలయానికి వెళ్లి, పరిపాలన అధికారి మనోరంజని, తహసీల్దారు రామారావుకు వినతిపత్రం అందించారు. నిరసన కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ సుంకర గిరిబాబు, జెడ్పీటీసీ సభ్యుడు కోరాడ వెంకటరావు, దాట్ల పెదబాబు, ఎంపీపీలు దంతులూరి వాసురాజు, కె.రాంబాబు, కార్పొరేటర్ దొలపల్లి ఏడుకొండలు, చెన్నా దాసు, జిల్లా ప్రధాన కార్యదర్శి గంట్రెడ్డి శ్రీనివాస్, అధికార ప్రతినిధి బింగి హరికిరణ్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు, జీవీఎంసీ వార్డు అధ్యక్షులు గాడు శ్రీను, బంక సత్యం, మజ్జి వెంకటరావు, కోరాడ లక్ష్మణరావు, పాండ్రంగి శ్రీను, బొట్ట రామకృష్ణ, బోర సూర్రెడ్డి, అల్లిపల్లి నరసింగరావు, మైలపల్లి షణ్ముఖరావు, జగుపల్లి ప్రసాద్, అక్కరమాని రామునాయుడు, పాండ్రంకి అప్పారావు, చిల్ల భాస్కరరెడ్డి, శిల్లా కరుణాకరరెడ్డి, పోతిన హనుమంతరావు, పోతిన శ్రీనివాసరావు, బొట్ట అప్పలరాజు, గుడ్ల పోలిరెడ్డి, కొలుసు ఈశ్వరరావు, కర్రి స్వామి, జీరు వెంకటరెడ్డి, గుండాసి మధు, కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిల్లా సుజాత, డబ్బీరు ప్రశాంతి, సీహెచ్ రజని, వంకాయల మారుతీ ప్రసాద్, పిల్లా సూరిబాబు, వాసుపల్లి కొండబాబు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు కలిమి గంగరాజు, బొడ్డు దుర్గారావు, ఇల్లిపల్లి నరసింగరావు, షిణగం దామోదరరావు, శిరుగిడి ఆదిబాబు, పిన్నింటి వెంకటరమణ, షిణగం ఎర్రయ్య, బోని సన్యాసినాయుడు, ఈర్ల ఈశ్వరరావు, బేపల గురునాయుడు, ఉప్పాడ సూర్రెడ్డి, లెంక రాంబాబు, అక్కరమాని అప్పలనాయుడు, తొమురోతు సత్యనారాయణ, షిణగం రాంబాబు, పల్ల రమణ, కాళ్ల గౌరి, చందక సూరిబాబు, కోరాడ వెంకటరమణరావు, బాడితబోయిన రాములప్పడు, ఆర్.ప్రభాకర్‌నాయుడు, చందక శ్రీను, బంక శ్రీను, దొంతల కనకరాజు, మామిడి శివరామకృష్ణ, బీవీకేకే వర్మ, బుగత సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నేరాలు..ఘోరాలే ఏడాది పాలనలో ప్రగతి

చంద్రబాబు, లోకేష్ సూపర్‌సిక్స్ సహా మరెన్నో ఆచరణకు వీలుకాని హామీలను ఇచ్చారని చిన్న శ్రీను అన్నారు. ఇప్పుడు ఒక్కటి కూడా అమలు చేయలేక చేతులెత్తేశారన్నారు. ఎగువపేట సమీపంలోని వేదిక వద్ద ఆయన మాట్లాడారు. సంక్షేమం, అభివృద్ధి ఏదీ లేకపోగా నేరాలు, ఘోరాలు, అవినీతి దారుణంగా పెరిగిపోతున్నాయన్నారు. రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు చేస్తూ ఇష్టంవచ్చినట్లు తప్పుడు కేసులు పెట్టడమే కూటమి ప్రభుత్వం సంవత్సర కాలంలో సాధించిన ప్రగతి అని ఎద్దేవా చేశారు. ఎన్నో ఆశలతో కూటమి ప్రభుత్వాన్ని ఎన్నుకున్న ప్రజలు, ఇప్పుడు చీత్కరించుకుంటున్నారన్నారు. ఏడాదిలోనే ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చిందన్నారు. ఇచ్చిన హామీలను విస్మరించిన ప్రభుత్వానికి ప్రజలు కచ్చితంగా, చాలా గట్టిగా బుద్ధి చెబుతారన్నారు.



ఎగువపేట వేదిక వద్ద మాట్లాడుతున్న చిన్న శ్రీను


ఆర్డీవో కార్యాలయం వద్ద పరిపాలనాధికారి మనోరంజని, తహసీల్దారు రామారావుకు వినతిపత్రం అందిస్తున్న మజ్జి శ్రీనివాసరావు, నాయకులు

ఇబ్బందులకు గురిచేసే డీలర్లను తొలగించండి


మాట్లాడుతున్న సీపీఐ నాయకులు అప్పలరాజు, ఆదినారాయణ

తగరపువలస: రాష్ట్రంలో ఏ డిపో వద్ద అయినా వినియోగదారులు రేషన్ తీసుకునే వెసులుబాటు ఉందని ప్రభుత్వం ప్రకటించినా భీమిలి నియోజకవర్గంలో డీలర్లు మాత్రం దీనిని అమలు చేయడం లేదని సీపీఐ భీమిలి ఏరియా సమితి నాయకులు మోర అప్పలరాజు, నూలు ఆదినారాయణ ఆరోపించారు. గుజ్జు రామునాయుడు భవన్‌లో బుధవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ఇంటి ముందుకే వాహనాలు వచ్చి రేషన్ సరుకులు అందించేవని, ఇది వినియోగదారులకు సౌకర్యంగా ఉండేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం వాహనాలు తొలగించి డిపోలకు వెళ్లి సరుకులు తెచ్చుకోవాలని పాత పద్ధతి అనుసరిస్తుండటం బాగా లేదన్నారు. తారెత్తిపోయే ఎండల్లో వృద్ధులు, దివ్యాంగులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం నివాసాలకు దగ్గరగా డిపోలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఏ డిపోలో అయినా వినియోగదారులకు సరకులు ఇచ్చేలా పౌర సరఫరాల శాఖ డీలర్లకు ఆదేశాలు ఇవ్వాలన్నారు. వినియోగదారులను ఇబ్బంది పెట్టే డిపోల యజమానులను తొలగించాలన్నారు. ఇకపై ఏ ఒక్క వినియోగదారుడు ఇబ్బంది పడినా ఆయా డిపోల ముందు ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

యోగా దినోత్సవానికి జోన్-2 నుంచి 80వేల మంది..

జెడ్డీ కనకమహాలక్ష్మి


మాట్లాడుతున్న జెడ్డీ కనకమహాలక్ష్మి


శిల్పారామంలో యోగా చేస్తున్న సాధకులు

పీఎం పాలెం: విశాఖలో ఈ నెల 21వ తేదీన జరగనున్న యోగా దినోత్సవానికి జోన్-2 నుంచి సుమారు 80వేల మంది అభ్యాసకులు పాల్గొనున్నారని జోన్-2 జెడ్సీ కనకమహాలక్ష్మి తెలిపారు. శిల్పారామంలో యోగాసనాల శిక్షణను బుధవారం సాయంత్రం ఆమె పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు శిక్షణ ఇచ్చేవారిని, యోగా అభ్యసిస్తున్న వారిని అధికారికంగా గుర్తించామన్నారు. యోగా దినోత్సవం రోజు కేటాయించిన ప్రాంతాల్లో సామూహిక యోగాసనాల్లో వారు పాల్గొంటారని తెలియజేశారు.

తప్పిపోయిన బాలిక తల్లి చెంతకు..


బాలికను తల్లికి అప్పగిస్తున్న ఎస్ఐ భాస్కరరావు

పీఎం పాలెం: తప్పిపోయిన ఆరేళ్ల బాలికను గంటల వ్యవధిలో పీఎం పాలెం పోలీసులు తల్లి చెంతకు చేర్చారు. ఇందుకు సంబంధించి స్థానిక ఎస్ఐ భాస్కరరావు తెలిపిన వివరాలివి.. వాంబే కాలనీ కే బ్లాక్ ఎఫ్ఎఫ్-7కు చెందిన గృహిణి తన కుమార్తె యోగిత(6)ను వెంట తీసుకుని ఆధార్ కార్డులో కుమార్తె పేరు చేర్చే పనిమీద కారుషెడ్ యూనియన్ బ్యాంక్ వద్ద గల ఆధార్ కేంద్రానికి బుధవారం ఉదయం 10 గంటలకు వచ్చింది. తల్లి ఏమరుపాటుగా ఉండటంతో కుమార్తె అక్కడి నుంచి నడుచుకుంటూ ఎటో వెళ్లిపోయింది. కొద్దిసేపటి తర్వాత బిడ్డ కనబడకపోవడంతో ఆందోళన చెందిన బాలిక తల్లి, తన కుమార్తెను ఎవరో కిడ్నాప్ చేశారని పోలీసులకు సమాచారం అందించింది. వెంటనే స్పందించిన పీఎం పాలెం పోలీసులు పరిసరాల్లో వెదికారు. క్రికెట్ స్టేడియం వద్ద బాలికను గుర్తించిన ఎస్ఐ భాస్కరరావు కారుషెడ్ ఆధార్ కేంద్రం వద్ద ఆమె తల్లికి అప్పగించడంతో కథ సుఖాంతం అయింది.

ఇలా అయితే అడ్మిషన్లు ఎలా?

- బదిలీ ప్రక్రియలో ఉపాధ్యాయులు
- చంద్రంపాలెం హైస్కూల్లో అందుబాటులో లేని సిబ్బంది
- తల్లిదండ్రుల పరిస్థితి అగమ్యగోచరం


అడ్మిషన్స్ కోసం పాఠశాల వద్ద వేచి ఉన్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు


చంద్రంపాలెం హైస్కూల్లో మూసి ఉన్న హెచ్‌ఎం, ఆఫీసు రూంలు

మధురవాడ: రాష్ట్రంలోనే పెద్దదైన చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం మార్పు, ఉపాధ్యాయుల కౌన్సెలింగ్ ప్రక్రియల కారణంగా అడ్మిషన్లు గాలికి వదిలేశారు. ఇక్కడ వేసవి సెలవులు ప్రారంభం నుంచే అడ్మిషన్లు జరుగుతూ ఉంటాయి. ప్రతి ఏడాది వెయ్యి మందికి పైగా కొత్త విద్యార్థులు చేరుతూ ఉంటారు. అడ్మిషన్లు వచ్చిన విద్యార్థుల నుంచి టీసీ, ఇతర సర్టిఫికెట్ల స్వీకరణ, వారికి సరియైన సూచనలు ఇవ్వడం కోసం ప్రత్యేక బృందాలు కూడా ఏర్పాటు చేస్తారు. కానీ, కొద్ది రోజులుగా పర్యవేక్షణ సక్రమంగా లేకపోవడంతో ప్రత్యేక బృందాలు పాఠశాలకు రావడంలేదు. దీంతో అడ్మిషన్ల కోసం పదుల సంఖ్యలో పాఠశాలకు వస్తున్న విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. ఉన్నత స్థాయి అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

కదం తొక్కిన వైఎస్సార్‌సీపీ

దగా ప్రభుత్వంపై తీవ్ర నిరసన

నియోజకవర్గ నలుమూలల నుంచి తరలిన పార్టీ శ్రేణులు


పద్మనాభం జంక్షన్‌లో ర్యాలీని ప్రారంభిస్తున్న జెడ్పీ వైస్ చైర్మన్ గిరిబాబు, ఎంపీపీ రాంబాబు, పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మణరావు


7వ వార్డు నుంచి పోతిన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో..


అడవివరం నుంచి భీమిలి వెళ్లేందుకు సిద్ధమైన వైఎస్సార్‌సీపీ నాయకులు


ర్యాలీగా వెళ్తున్న చిట్టివలస కార్మికవాడ ప్రజలు


ఆనందపురం మండలం శొంఠ్యాం నుంచి..

మాయమాటలు చెప్పి ఓట్లు వేయించుకుని, గద్దెనెక్కిన దగా కూటమి ప్రభుత్వం ఏడాది గడిచినా సంక్షేమ పథకాలు అమలు చేయకపోవడంతో భీమిలి నియోజకవర్గ ప్రజలు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. వెన్నుపోటు దినం పేరుతో వైఎస్సార్‌సీపీ నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సంక్షేమం చేతగాని కూటమి ప్రభుత్వ దిగిపోవాలని నినాదాలు చేశారు. కార్యక్రమానికి 8వ వార్డు నుంచి పార్టీ అధ్యక్షుడు గుడ్ల పోలిరెడ్డి ఆధ్వర్యంలో బైకులు, కార్లు 200 వాహనాలతో భీమిలి వరకు ర్యాలీగా వెళ్లారు. 4వ వార్డు కాపులుప్పాడలో కార్పొరేటర్ దౌలపల్లి కొండబాబు ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. పద్మనాభం నుంచి జెడ్పీ వైస్ చైర్మన్ సుంకర గిరిబాబు, ఎంపీపీ కంటుబోతు రాంబాబు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు ఆధ్వర్యంలో బైక్‌లపై భారీ ర్యాలీగా కార్యకర్తలు తరలివెళ్లారు. 7వ వార్డు నుంచి ఏపీ నగరాలు కార్పొరేషన్ మాజీ చైర్మన్ పోతిన శ్రీనివాసరావు, నాయకులు పీకేఎం పాత్రుడు, సూరిబాబు, మారుతీప్రసాద్, వరలక్ష్మి ఆధ్వర్యంలో, 5వ వార్డు నుంచి వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పోతిన హనుమంతురావు ఆధ్వర్యంలో ర్యాలీగా వెళ్లారు.

– తగరపువలస/కొమ్మాది/మధురవాడ/పద్మనాభం/సింహాచలం


ఆనందపురం మండలం పాలవలస నుంచి..


8వ వార్డులో ర్యాలీని ప్రారంభిస్తున్న వార్డు అధ్యక్షుడు గుడ్ల పోలిరెడ్డి


4వ వార్డులో ర్యాలీ ప్రారంభిస్తున్న కార్పొరేటర్ దౌలపల్లి కొండబాబు


భీమిలి జోన్ చిల్లపేట నుంచి..


5వ వార్డు నుంచి పోతిన హనుమంతురావు ఆధ్వర్యంలో ర్యాలీ

మధ్యాహ్న భోజనం నాణ్యతలో శ్రద్ధ వహించాలి


వంటల పోటీల్లో పాల్గొన్న మధ్యాహ్న భోజన సిబ్బంది

భీమునిపట్నం: పాఠశాలల్లో పిల్లలకు అందించే మధ్యాహ్న భోజనం విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎంఈవోలు శివరాణి, జయప్రద సూచించారు. మధ్యాహ్న భోజన పథకం సిబ్బందికి భీమిలిలో మండల స్థాయిలో నిర్వహించిన ఒక రోజు శిక్షణలో వారు పాల్గొన్నారు. వంటల పోటీలను నిర్వహించి, విజేతలకు బహుమతులు అందించారు.

గ్రామీణ ప్రజలకు పారా మిలిటరీ ఫోర్స్ సేవలు


ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు జ్ఞాపిక అందిస్తున్న ఐటీబీపీ డీఐజీ జైస్వాల్

తగరపువలస: దేశ సరిహద్దులలోనే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో సైతం తాము సేవలు అందించడానికి సిద్ధంగా ఉన్నామని ఐటీబీపీ, సెక్టార్ హెడ్ క్వార్టర్ (పాట్నా) డీఐజీ పి.కె. జైస్వాల్ అన్నారు. ఆనందపురం మండలం పందలపాక ఐటీబీపీ ఫోర్స్ ప్రాంగణంలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుతో కలిసి ప్రధానమంత్రి భారత జన ఔషధి కేంద్రాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఐజీకి బెటాలియన్ అధికారులు గౌరవ వందనం చేశారు. అనంతరం పెరేడ్ మైదానంలో డీఐజీ గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడారు. చైనా సరిహద్దు రక్షణదళంగా ఏర్పాటైన బెటాలియన్ సేవలు దేశమంతా విస్తరించాయన్నారు. విశాఖలో కొంతకాలం క్రితం 56వ బెటాలియన్ ఏర్పడిందన్నారు. ఈ ప్రాంగణంలో ఏటీఎం, ఆస్పత్రి, అంబులెన్స్ సేవలతో పాటు జనరిక్ మందులు అందుబాటులో ఉంచామన్నారు. పరిసర ప్రాంతాల ప్రజలు బెటాలియన్‌లో వైద్యుల సలహాలు, సూచనలు పొందవచ్చని చెప్పారు. కార్యక్రమంలో బెటాలియన్ కమాండెంట్ హరిసింగ్, ద్వితీయ కమాండెంట్ సూరజ్ ప్రకాష్ జోష్, సీనియర్ మెడికల్ ఆఫీసర్ జహీదా ముథాహర్ తదితరులు పాల్గొన్నారు.